నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 18 అక్టోబర్ 2024 : పేజీలు 8

## పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు. పోరుమామిళ్ల సర్కిల్ నందు పోరుమామిళ్ల సిఐ శ్రీనివాసులు, పోరుమామిళ్ల, కాసినాయన, కలసపాడు స్టేషన్ల ఎస్సైలు కొండారెడ్డి, హను మంతు, చిరంజీవిలతో క్రైమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని వారి వెనుక ఎవ్వరు ఉన్న ఉపేక్షించవద్దని వారికి సూచించారు. విధి నిర్వహనలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉన్నతాధికారుల సూచనలు తప్పకుండా అమలు చేయాలని సూచించారు.

## కడప మున్సిపల్ కమిషనర్‌గా మనోజ్ రెడ్డి



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప మున్సిపల్ కమిషనర్‌గా మనోజ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మెరకు ఆయన గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపను అభివృద్ధి పథంలో నడిపిస్తాను. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కడప అభివృద్ధికి కృషి చేస్తాను," అని చెప్పారు. మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు కోసం అధికారులతో సమీక్ష నిర్వహించి, వర్షాకాలంలో నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మంచి నీటి సరఫరా అందించడానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడం మా ప్రాధాన్యతనన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. నీటి కొరత నివారణపై అధికారులతో చర్చించి, తగిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలో భూముల అక్రమ ఆక్రమణలు జరిగితే, వాటిని వెనక్కి తీసుకునేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

**ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం**

**హత్యరాల మహా క్షేత్రం నుండే అభివృద్ధి ఆరంభం**

**త్రేతేశ్వర స్వామి ఆశీస్సులతో ముందుకు వెళ్తాం**

**పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు**



8లో

# ప్రయివేటు మత్తు షురూ





**నిబంధనలు అమలయ్యేనా? ...**
**గుడి, బడి నిబంధనలు సాధ్యమేనా?**
**ఎమ్మార్పీకే విక్రయాలు సాధ్యమా?**
**బెల్టు షాపులను అరికట్టే సామర్థ్యం ఉందా?**

> రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ప్రయివేట్ మత్తు మొదలైంది. టెండర్లతోనే భారీగా ఆదాయం పొందిన ప్రభుత్వం ప్రస్తుతం ప్రయివేటు వ్యక్తులకు మద్యం వ్యాపారం అప్పగించడంతో బుధవారం నుండి కొత్త షాపులు మొదలయ్యాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి షాపులు దక్కించుకున్న మద్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తారా లేక ఆదాయానికే పెద్ద పీట వేస్తారో వేచి చూడాలి. ఒకవేళ ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ప్రస్తుతం ఎక్కడ చూసినా మద్యం షాపుల గోల కనిపిస్తుంది. భారీ పోటీల మధ్య షాపులు దక్కించుకున్న వారు 16 వ తేదీ నుండి షాపులను ప్రారంభించుకోవడం, అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు చోటు చేసుకోవడం చకచకా జరిగిపోయాయి. అయితే కొన్ని మద్యం షాపులలో అధిక ధరలకు అమ్ముతున్నారని కొందరు ఫిర్యాదు చేయడం, అలాగే మరి మరికొన్ని షాపులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. మరి కోట్లాది రూపాయలు వెచ్చించి షాపులు దక్కించుకున్న వారు తమ వ్యాపారాలు మంచిగా జరగాలని ఆశపడడంలో తప్పులేదు. అయితే నిబంధనలు కూడా పాటించాల్సిన అవసరం ఉండడంతో ప్రైవేట్ షాపులు మొదలై ఒక్క రోజు కూడా గడవక ముందే అధికారులకు ఫిర్యాదులు వెళుతున్నాయి. దీనికి తోడు మద్యం ధరలు ఏమాత్రం తగ్గలేదని, మంచి మందు అందుబాటులో ఉంది కానీ ధరలు మాత్రం అలాగే ఉన్నాయని పలువురు మందుబాబులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం నిబంధనల మేర వ్యవహరించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరి ప్రైవేటు మద్యం వ్యాపారం మొదలై ఒక్కరోజు కూడా కాకముందే మద్యం చుట్టూ అటు ప్రతిపక్షం, ఇటు అధికార పక్షం మాటకు మాట విసురుకుంటూ మద్యం మత్తులో ఉన్న మందుబాబులకు రాజకీయ కిక్కును అందిస్తున్నారు. 4లో

## దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన అధికారులు

చెన్నూరు మేజర్ న్యూస్: తుపాను కారణంగా మండలం లో మూడు రోజులుగా కురిసిన అధిక వర్షానికి దెబ్బతిన్న పంటలను కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఏ వీరయ్య, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.కే.అంకయ్యకుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ నేలపై ఒరిగిన వరి పైరును చిన్న కమతం గల రైతులు వరి కుదులను నిలబెట్టి కట్టుకో వచ్చని తెలి పారు. పొలంలో అధికంగా ఉన్న నీటిని కాలువలు ద్వారా తీసి వేయాలని తెలియజేశారు. లీటర్ నీటికీ 50 గ్రాముల ఉప్పును కలిపి పిచికారి చేయడం వలన విత్తనం రంగు మారకుండా, మొలకలు రాకుండా ఉం టుందని తెలిపారు. ఈ పరిశీలనలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డా డి.శశికళ, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.చరణ్ కుమార్ రెడ్డి, సృజన రైతులు ఉన్నారు.



# పులివెందులలో ఘనంగా వాల్మీకి జయంతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో మహర్షి వాల్మీకి జయంతి గురువారం ఘనంగా జరిగింది. పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో వాల్మీకి విగ్రహాన్ని వాల్మీకులు అందరూ కలిసి ఏర్పాటు చేశారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. గురువారం తెల్లవారుజాము నుంచి పట్టణంలోని వాల్మీకులు విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి కాయ కర్పూరాలను సమర్పించారు. వాల్మీకులతో పాటు పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి లు వాల్మీకి విగ్రహం వద్ద కాయ కర్పూరాలను సమర్పించి వాల్మీకులందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అంబకపల్లె నారాయణస్వామి, అంబకపల్లె బాలుడు,మేకల విశ్వనాథ్, దాసరి చంద్రమౌళి, రామాంజనేయులు, దాసరిశేఖర్, నాగరాజు, ఆదినారాయణ, రమేష్, యస్ నాగరాజు, మల్లికార్జున, వెంగముని, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి పంటను పరిశీలించిన జిల్లా అధికారి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని చిర్రాజు పల్లె దండుపల్లె, తిప్పలూరు గ్రామాలలోని ఉల్లి పంటలను పరిశీలించి రైతులకు, జిల్లా ఉద్యానవనాధికారి గురు వారం జిల్లా ఉద్యానవనాధికారి సువాసిని సలహాలు సూచనలు ఇచ్చారు. ఉల్లి పంట తొలి దశలోనే ఉండి మురుగు నీటిని బయటకు పంపాలని, ఉల్లిగడ్డలను పీకిన తర్వాత నిలువ ఉంచిన గడ్డలు కుళ్ళిపోకుండా ఉండడానికి, ఒక గ్రాము డేయోపీనెట్ మేథెల్ లేదా ఒక గ్రామం కార్బిండిజమ్ లేదా ఒక మిల్లి ప్రాకొన్నజోల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి గడ్డకులను నివారించవచ్చునని తెలిపారు. వీలైనంత త్వరగా గడ్డలను గ్రేడింగ్, ప్యాకింగ్ చేసి నిల్వ ఉంచి, చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రెడ్డయ్య సహాయక సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌లకు దిక్కు లేదు కానీ సూపర్ సిక్స్ పాలసీలట!

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదు కానీ సూపర్ సిక్స్ పాలసీలు అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉట్టి కెక్క లేనమ్మ స్వర్గానికి ఎగురుతా అన్నట్లు చంద్రబాబు ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. రూ.30 లక్షల కోట్లు పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉద్యోగాలు, ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేస్తారట.. ఇవన్ని చెవిలో పూలు పెట్టుకుని మనం నమ్మాలట! అన్నారు. సూపర్ సిక్స్ హామిల్లో సామాజిక ఫించన్ తప్ప మిగిలిన 5 హామీలు అమలు కాలేదన్నారు. అవి అమలు కాకుండానే సూపర్ సిక్స్ పాలసీలు, 20 లక్షల ఉద్యోగాలని ఎవరిని నమ్మించేందుకు పిట్టలదొర ప్రసంగాలని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఒక్కో ఇంటికి ఒక త్రాగుబోతును తయారు చేయకుంటే అదే పదివేలు అన్నారు. పిట్టలదొర యెచ్చులు మాని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

# పోరుమామిళ్లలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది

## ఆర్ అండ్ బి అధికారులు రాజకీయ నాయకుల కమిషన్లతో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులురోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వరి నాట్లు వేస్తూ నిరసన తెలిపిన సిపిఎం నాయకులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని ఫైర్ ఆఫీస్ నుండి మలకత్వ వరకు 25 కోట్ల రూపాయలతో డ్రైనేజీ, రోడ్డు, లైటింగ్ సదుపాయాలతో కూడిన నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులు చేయాలని గత ప్రభుత్వంలో టెండర్ వేయడం జరిగింది. ఇప్పుడు రాజకీయ నాయకులు, ఆర్ అండ్ బి అధికారుల కమిషన్లతో రోడ్డు పనులు ఆగిపోయాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా దేవాలయం ముందు చినుకు పడితే చేపల చెరువుగా మారి ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. వర్షం పడితే పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఆ గుంతల్లో ప్రయాణికులు, పాదాచారులు నడుస్తూ కింద పడడం వల్ల కాళ్లు చేతులు విరుగుతున్నను ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. గుంతల్లో నిలిచిన నీటిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరికర్రలు నాటుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే ఈ రోడ్ల వల్ల ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, స్టేట్ బ్యాంక్, అంబేద్కర్ సర్కిల్, పోలీస్ స్టేషన్ల దగ్గర జరి గిన ప్రమాదాల మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రోడ్డును యధావిధిగా వేసి పోరుమామిళ్లను అభివృద్ధి చేయాలని, అలాగే సుందరీ కారణంగా తీర్చిదిద్దాలన్నారు. దుర్మార్గమైనటువంటి అధికారులు, రాజకీయ నాయకులు ప్రజలకు మేలు చేయకుండా కమిషన్లకు కక్కుర్తి పడి రోడ్డును నిర్వీర్యం చేయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. పోరుమామిళ్లలో డ్రైనేజీ వ్యవస్థ చాలా ఘోరంగా ఉందని, డ్రైనేజీ కాలువలను కూడా కబ్జా చేయడం జరిగింది. ఇలాంటి వారిపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని వారన్నారు. వర్షం వస్తే డ్రైనేజ్ నీరంతా రోడ్డు పైకి రావడం చాలా బాధాకరమన్నారు. రంగసముద్రం పంచాయతీ పరిధిలో రెడ్డి నగర్ తదితర ప్రాంతాలు వర్షాలకు బురదకుంటగా మారాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి పాడుఅయిపోయిన రోడ్లను మరమత్తులు చేయించాలని కోరుతున్నామన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి



బ్రహ్మంగారిమఠం,మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయ బలిజ అన్నదాన సంఘం సత్రంలో శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి ఘనంగా నిర్వహించిన బలిజలు సంఘం నాయకులు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బలిజ సంఘం కార్యదర్శి రచయిత బొల్లు రామ్మోహన్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని సుసంపనం చేసేందుకు దేశవ్యాప్తంగా చెరువులు, కాలువలు ఆ కాలంలో నిర్మింపజేసిన గొప్ప రైతు బాంధవుడు ప్రపంచంలోనే విజయనగర కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్ప చక్రవర్తి తాను స్వయంగాను అముక్త మూల్యద అనే గ్రంధాన్ని రచించిన గొప్ప కవి దేశ భాషలందు తెలుగు లెస్స అని 500 సంవత్సరాల క్రితమే కీర్తించి తెలుగు భాషకు గొప్ప పేరు తెచ్చిన మహనీ యుడన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరాములు కార్యదర్శి బొల్లు సిద్ద య్య ఆకుల కొండయ్య ధరిమిశెట్టి రమణయ్య సుబ్బరాయుడు (మల్లెపువ్వు) అంబిశెట్టి వెంకటసుబ్బయ్య ఆరవ రఘురామయ్య డి మురళి ఆకుల శివ , పాడి బాబు, చిన్న వీరయ్య, రమణ, ఎస్ రామ్మోహన్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంది, జొన్న పంటలకు ఉపయోగంగా వర్షాలు

### వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న తుఫాన్ వర్షాలు, ప్రస్తుతం సాగులో ఉన్న కంది, పత్తి పంటలకు ఎంతో ఉపయోగకరంగా, ఉన్నాయని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. పొలాలలో ఎక్కడ చూసినా పచ్చదనం కనిపిస్తోందన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగు చేసి ఎండు ముఖం పట్టిన పత్తి, కంది, జొన్న, కొర్ర పంటలకు ఈ వర్షం ఎంతగానో ఊరట నిస్తోందన్నారు. ఈ తుఫాను వర్షాల కారణంగా పొలాలలోని తగ్గుగా ఉన్న ప్రాంతాలలో నీరు నిలచడం జరుగుతుందని, ఇలాంటి పరిస్థితులలో ఆయా రైతులు తమ పొలాల్లోని, ఆ నీటిని బయటకి పంపేందుకు మురుగు కాలువలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్:లింగాల మండలంలోని రైతుసేవా కేంద్రం సహాయకులకు, రైతులకు లింగాల రైతు సేవా కేంద్రం నందు గురువారం సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమన్ని మండల వ్యవసాయధికారి రమేష్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 6,7 (1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో అడిగిన సమాచారం పూర్తి స్థాయిలో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి సమాచారం ఇవ్వని సందర్భాల్లో సమాచార అధికారిపై జరిమానా, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు. సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవడం ప్రజల హక్కు, సమాచార హక్కు చట్ట ప్రకారం కోరిన సమచారం అందుబాటులో లేకుంటే సంబంధిత శాఖ అధికారులకు సదరు దరఖాస్తును బదలాయించ వచ్చునన్నారు. అలాగే లింగాల రైతు సేవా కేంద్రంలో ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ కొరకు గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతుసేవా కేంద్రం సహాయకులు, ఆర్‌బికే సిబ్బంది విక్టోరియా రాణి, రైతులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి

**పోతుగుంట రమేష్ నాయుడు**



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలోని బైపాస్ రోడ్డు నందు గల మహర్షి ఆదికవి వాల్మీకి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆదికవి మహర్షి వాల్మీకి మహోన్నత ఇతిహాసమైన రామాయణ ద్వారా శ్రీరాముని పావన చరితాన్ని మనకు తెలియజేసిన వారి తత్త్వబోధ మనల్ని మేలైన మార్గంలో ముందు నడిపించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. అందరూ కూడా వాల్మీకి చూపించిన మార్గంలో పయనించాలని వారు తత్వాన్ని అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి ఓబీసీ మర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బీజేపీ నాయకులు రమేష్ శ్రీనివాసులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మున్సిపల్ కార్యాలయం నందు మహర్షి ఆదికవి వాల్మీకి జయంతి సందర్భంగా వారికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఆదికవి మహర్షి వాల్మీకి మహోన్నత ఇతిహాసమైన రామాయణ ద్వారా శ్రీరాముని పావన చరితాన్ని మనకు తెలియజేసిన వారి తత్త్వబోధ మనల్ని మేలైన మార్గంలో ముందు నడిపించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. అందరూ కూడా వాల్మీకి చూపించిన మార్గంలో పయనించాలని వారు తత్వాన్ని అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్, డిఈఈ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధ్వంసమైన గుడిని సందర్శించిన కూటమి నాయకులు



ములకలచెరువు, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకల చెరువు మండలం నందు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం కూల్చివేత ఘటనలో భాగమైన దుండగులను కఠినంగా శిక్షంచాలి అని రాష్ట్ర మాజీ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు కట్ట దొరస్వామి నాయుడు, ములకలచెరువు మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ మీడియా ముందు మాట్లాడుతూ ఇలాంటి పాపానికి ఒడిగట్టిన వారు ఎవరైనా సరే వాళ్ళను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తోట గిరిధర్, వెంకట స్వామి, చింతకుంట్ల కేశవులు, చెన్న కృష్ణ, ఆదినారాయణ, గొడ్డు మరి రవి, గాలి నారాయణ, నాగేంద్ర, సోము, ఉమా శంకర్, తంబళ్ల శివన్న, ఏంఎల్ ఆర్, శంకర, మున్నా , సూరి, నారాయణస్వామి పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న బ్రాందీ షాపును తక్షణమే తొలగించాలి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బికేఎంయు) రైల్వే కోడూరు మండల కార్యదర్శి మొగిలి వినయ్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు పట్టణం స్టేషన్ రోడ్డులో ఉండే స్టేట్ బ్యాంక్ దురుగా ఉన్న బ్రాందీ షాపును తక్షణమే ఎత్తివేయాలని ఎక్సైజ్ సి ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు )అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పందు గోల మణి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ జ్యోతి చిన్నయ్య, రైల్వే కోడూరు మండల సిపిఐ కార్యదర్శి దార్ల రాజశేఖర్ హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు స్టేషన్ రోడ్డు స్టేట్ బ్యాంకుకి దగ్గర నిత్యం ప్రజలు, కాలేజీ స్టూడెంట్స్, స్టేట్ బ్యాంక్ ఖాతాదారులు నిత్యం తిరుగుతున్న ప్రాంతంలో బెల్ట్ షాపుకు అనుమతి ఎలా ఇస్తారని అదేమైనా టీ, కూల్ డ్రింక్ షాప్ అని ఎక్సైంజ్ సీఐని సుమారు అర్థగంట పాటు నిలదీయడం జరిగినది, ఈ షాపు వల్ల కాలేజీ స్టూడెంట్స్, యువకులు మందుకు బానిసలై చెడిపోవడానికి దారితీస్తుందని అనేక మంది కాలేజీ అమ్మాయిలుపైన అల్లర్లు జరుగుతాయని, వీటన్నిటికీ కారణం ఎక్సైంజ్ సిఐ పూర్తి బాద్యులు అవుతారని వారు అన్నారు, రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట రోజు మందుబాబులు ఆడవారిపై అఘాతం చేస్తున్నారని, వీటి అన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్స్చేంజ్ సీఐ ఒక మహిళగా ఉండి కాసులకు కక్కుర్తి పడి నడి బజార్లో బ్రాందీ షాపుకు ఏ విధంగా అనుమతి ఇస్తారని వారు సూటిగా ప్రశ్నించారు, బెల్ట్ షాపును రద్దు చేయకపోతే రేపు వేలాది మందితో రాస్తారోకో చేస్తామని, తహసిల్దార్ కార్యాలయం కూడా ముట్టడి కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు, కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు )రైల్వే కోడూరు నియోజకవర్గం నాయకులు జయరామయ్య, ఓబులవారిపల్లె మండలం అధ్యక్ష ,కార్యదర్శులు, రమణయ్య, వెంకటరమణ, వెంకటేశు, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, భాగ్యలక్ష్మి, వీరితోపాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు,

# అకాల వర్షానికి రహదారులు బురదమయం



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరులో రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షానికి కాలువలు, రహదారులు బురదమయం అయ్యాయి. ఈ సందర్భంగా రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, వారి కుమారులు సాయి వికాస్ రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు పారిశుద్ధ కార్మికుల చేత కాలువలలో పేరుకుపోయిన మట్టిని తొలగించి రహదారులని శుభ్రం చేసి వ్యాధులు ప్రబల కుండా ఎక్కడి చెత్తను అక్కడ తీయించేసారు. రైల్వేకోడూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



తంబల్లపల్లి, మేజర్ న్యూస్ రామాయణ ఇతిహాసాన్ని జగతికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని తంబల్లపల్లి మండల విద్యా శాఖ కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు, అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఐటిఐ ఇంచార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, యంఆర్సీ స్టాఫ్, ఐటిఐ స్టాఫ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ఉచిత కంటి పరీక్షా శిబిరం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ దృష్టి అగర్వాల్ ఐ హాస్పిటల్ మదనపల్లి ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అగర్వాల్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ కంటిచూపు ప్రధానమైందని కంటి ఆరోగ్య సమస్యలు త్వరగా తెలుసుకొని లోపాలను సరి చేసుకోవాలని సూచించారు.తరచూ కంటి పరీక్షలు చేసుకోవడం ద్వారా కళ్ల సమస్యలను నివారించవచ్చునన్నారు. కంటి పరీక్షలకు హాజరైన 150 విద్యార్థుల్లో కొందరిఇ కంటి ఆపరేషన్ అవసరమని సూచించారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, దర్శన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం భావితరాలకు ఆదర్శం

**- వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : వాల్మీకి మహర్షి జీవితం భావితరాలకు ఆదర్శమని వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ స్పష్టం చేశారు. గురువారం 15వ వార్డు కౌన్సిలర్ పాకాల శంకరమ్మ,పాకాల హరి ఆధ్వర్యంలో రాగిమాను సర్కిల్ నందు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, చైర్‌పర్సన్ మనూజా రెడ్డి, జింకా వెంకటా చలపతి హాజరు కాగా అనంత మునిశేఖర్, కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, రాజేష్, నాయకులు నర్రీ బాబాయ్, మహేష్ బాబు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,హబీబ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, బొగ్గిటి కృష్ణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితాన్ని రామాయణం రూపంలో రచించడం ద్వారా ఆయన జన్మ చరితాత్మమైందన్నారు. వాల్మీకుల అభ్యున్నతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. వాల్మీకులకు వైకాపా అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, కార్యకర్తలు, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : శ్రీఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం నీరుగట్టువారిపల్లి మార్కెట్ యార్డ్ నందు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా చేతుల మీదుగా పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్,బీజేపీ నాయకులు నారద రెడ్డి,బండి ఆనంద్,గుడ్ విల్ కంప్యూటర్స్ అజయ్,బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండెల గౌతమ్ కుమార్,ఎంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్ర,బహుజన సేన వ్యవస్థపకులు చందు,చేనేత సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు, యాదవ సంఘం రెడ్డెప్ప,వడ్డెర సంఘం ఇ.గంగరాజు,మాజీ సైనికుల సంఘం నాయకులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి) ముఖ్య అతిథులుగా విచ్చేసి వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని,వాల్మీకుల సమస్యలు ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు జయసింహా, మంజునాథ్, నరసింహులుపాల్గొన్నారు.

# ప్రాచీన ఓదేటమ్మ ఆలయంలో చమర్తి ప్రత్యేక పూజలు



వీరబల్లి, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని ఓదివేడు పంచాయతీలోని గ్రామ కస్పాకు సమీపంలో గల ప్రాచీన ఓదేటమ్మ ఆలయంలో గురువారం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయా నికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఓదేటమ్మ ఆలయానికి వచ్చిన టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజుకి గ్రామస్తులతో పాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అమ్మవారికి పూజలు చేసి గ్రామ సమస్య లపై ఆరా తీశారు. కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, ఓదివేడు మాజీ సర్పంచ్ రాచరాయుడు, వెంకట రామరాజు,గ్రామ టిడిపి నాయకులు చలపతి, సిద్దిరాజు, రామచంద్రయ్య, రవీందర్ రాజు,నందకుమార్, రాజు,సుబ్బరామరాజు,ఒకటవ వార్డు సభ్యులు రవి ప్రకాష్ రాజు,సుధాకర్, శీను,కల్లూరు రామ్మోహన్ రెడ్డి, సుబ్బరామరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న సి నాగస్వరూపకు జె.ఎస్. యూనివర్సిటీ వారి చే పిహెచ్‌డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలియజేశారు. సి నాగస్వరూప మాట్లాడుతూ తాను ఆప్టిమైజింగ్ అల్గోరిథమ్స్ టు ఇంటిగ్రేట్ అడ్వాన్స్‌డ్ మెషిన్ లెర్నింగ్ మెథడ్స్ ఫర్ ప్రెడిక్టివ్ మెయింటెనెన్స్ ఇన్ ఇండస్ట్రియల్ ఐఓటీ అనే అంశంపై పరిశోధన చేసి నందుకు డాక్టరేట్ లభించిందన్నారు. డా. విజయ్‌భాస్కర్, అసోసియేట్ ప్రొఫె సర్, డిపార్ట్మెంట్ ఆఫ్‌సీఎస్ ఈ, జే ఎస్ యూనివర్సిటీ రవి శర్మ, ఆగ్రా యూని వర్సిటీ వారి పర్యవేక్షణలో పీహెచ్.డీ చేయడం జరిగింది. ఈ పరిశోధనలో భాగంగా పరి శ్రమల్లో పరికరాలను స్మార్ట్ పద్ధతుల ద్వారా అను సంధానించి పరిశ్రమలకు ఉపయుక్తమైన సమాచారాన్ని సేకరించి ఆ డేటా ని మెరుగు పరచిన మెషిన్ లెర్నింగ్ అల్గోరిథంలను ఉపయోగించి ముందస్తుగా పరికరాల నిర్వహణ, అవసరాలను, ఊహించవచ్చని, సైబర్ దాడులను అరికట్ట వచ్చ న్నారు. పరికరా ల సమర్థతను పెంచడం, మరమ్మత్తుల ఖర్చులను తగ్గించడం, పరిశ్రమల పనితీరు మెరుగుపరచడం ఈ పరిశోధన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు, చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రోఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి, సిఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ ఎం సుబ్బారావు డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం డాక్టర్ సి నాగస్వరూపను అభినందించారు.

# స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు శుభపరిణామం

## - డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకారుల అభివృద్ధి కోసం స్వర్ణకార కార్పొ రేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంపై ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం కార్యనిర్వాహక కార్య దర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ ఏపీలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకార కుటుం బాలకు ధైర్యాన్నిచ్చారని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రతిక్షణం సహకారం అందించిన ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి, కూటమి నాయకులకు, స్వర్ణకార సోదరులకు ధన్యవాదములు తెలిపారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అపారమైన అవకాశాలు

## - మిట్స్ కళాశాల విద్యార్థులకు వర్క్ షాప్



కురబలకోట, మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము వారు బీయింగ్ కెరీర్ రెడీ ఇన్ ది న్యూ (ఏ.ఐ) – డ్రైవెన్ వరల్డ్ అను అంశంపై వర్కుషాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికాలోని అట్లాంటాలో గల జార్జియా సిటీలోని జిఏ గ్లోబల్ టెక్నా లజీ కనెక్షన్లలో ప్రిన్సిపాల్ ఆర్ అండ్ డి ఇంజనీరుగా పనిచేస్తున్న డాక్టర్ జూబ్లీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ,ఆర్థిక మరియు రవాణాతో సహా అనేక పరిశ్రమలలో గేమ్–ఛేంజర్‌గా నిరూపించబడిందని, రొటీన్ టాస్కలను ఆటోమేట్ చేయగల సామర్థ్యంతో నిజ–సమయ విశ్లేషణను అందించే సామర్థ్యం తో, ఏఐ త్వరగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలకు అవసరమైన సాధనంగా మారుతోందన్నారు. వివిధ రంగాల్లో ఏఐని స్వీకరించడం ద్వారా ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, మెకానికల్ ఇంజనీర్ల పాత్ర గతంలో కంటే చాలా కీలకంగా మారిందన్నారు. ఏఐ మెకానికల్ ఇంజ నీర్‌లకు పరిశ్ర మను విప్లవాత్మకంగా మార్చడానికి సాధనాలు పద్ధతులను అందించిందని, డిజైన్ ప్రోటోటైపింగ్ నుండి తయారీ నిర్వహణ వరకు, మెకానికల్ ఇంజ నీరిం గ్ రంగంలో (ఏఐ) కీలకపాత్ర పోషిస్తోందన్నారు. మెకానికల్ ఇంజి నీరింగ్‌లో (ఏఐ) వినియోగం వేగంగా పెరుగుతోందని,ఇది రాబోయే సంవత్సరాల్లో ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు చేస్తుందని,ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో (ఏఐ) భవిష్యత్తు ఆశాజనకంగా ఉందని, శక్తితో పనిచేసే యంత్రాలు మానవ సామర్థ్యానికి మించిన పనిని చేయగలవని, భారీమొత్తంలో డేటాను విశ్లేషించడం భవిష్యత్తు ఫలితాలను అంచనా వేయడం వంటివి ఇందులో సాధ్య మన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ చదవడం వల్ల అనేక కెరీర్ అవకాశాలు లభిస్తాయని, మెకానికల్ ఇంజనీర్లు ఆటోమోటివ్, ఏరోస్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్ రోబోటిక్స్‌తో సహా అనేక రకాల పరిశ్రమలలో పని చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, డాక్టర్ అనంతరామన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్వేలులో ఘనంగా వాల్మీకి జయంతి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా అందిచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి చిట్వేలిలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటిం చడం చాలా గర్వంగా ఉందని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్య తెలియజేశారు ఈ సందర్భంగా ఆ మహనీయుడికి ఉపాధ్యాయులు సిఆర్పిలతో కలిసి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు వారు మాట్లాడుతూ మనదరం కుటుంబంలో పిల్లలతో సహా రామాయణం చదివించాలని. పెద్దలు గా ఆచరణకు ప్రయత్నించినప్పుడే కుటుంబ వ్యవస్థ బాగుంటుంది అన్నారు రామాయణంలో వాల్మీకి రాముడు జీవిత చరిత్రను అత్యుత్తమంగా తెలియజేసి ప్రపంచానికి ఆదర్శ పురుషుడిగా నిలిపాడని వారు కొనియాడారు రాములు దేవాలయం లేని గ్రామం ఎక్కడ దాదాపు ఉండదని ప్రస్తుతం మన జీవితంలో రాముడు అంతగా మిళితమై ఉన్నాడని రాముడు గురించి ప్రపంచానికి తెలియ జేసిన వాల్మీకి గొప్పతనాన్ని ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు

# పీలేరు సబ్ రిజిస్టర్‌గా శివకుమారి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు సబ్ రిజిస్టర్‌గా శివకుమారి బాధ్యత లు తీసుకున్నారు. ఈమె ఇది వరలో తిరుపతిలో సబ్ రిజిస్టర్ గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో పీలేరులో సబ్ రిజిస్ట్రార్ గా కార్యాలయం లో పనిచేశారు. ఇక్కడ పనిచేసిన నీరజ తిరుపతికి బదిలీ అయ్యా రు. ఈ సందర్భంగా శివ కుమారి మాట్లాడుతూ భూములు క్రయవిక్రయ దారు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనల మేరకు వరుస క్రమంలో రిజిస్ట్రార్ చేయించగలమని ప్రభుత్వాదేశాల మేరకు క్రయవిక్రయదారులకు తగిన సౌకర్యం కల్పిస్తూ హెల్ప్ డిస్క్ సౌకర్యం కూడా కల్పించామని దస్తాలేఖ కులకు ఇలాంటి అవినీతికి పాల్పడకుండా వారి నుండి ఎక్కువ ఫీజులు వసూలు చేయకుండా ఉండుటకు ఆదేశాలు ఇచ్చామని శివకుమారి తెలిపారు.

# మద్యం లాటరీల్లో సురేంద్ర యాదవ్ లక్కే లక్కు

## - 20 ఏళ్లుగా ఆయనకి కలిసొస్తున్న కిక్కు



కురబలకోట,మేజర్ న్యూస్ : అదృష్టం కొందరికి అప్పుడప్పుడు వరిస్తుంది. కొదరికీ అనునిత్యం వారి వెంటే ఉంటూ వారు తలచింది జరుగు తుంది. అన్నమయ్య జిల్లా, కురబల కోట మండలం ముదివేడుకు చెందిన పిల్లంగారి సురేంద్ర యాదవ్‌కు 20 ఏళ్లుగా వరుసగా అదృష్టం వరిస్తోంది. ఇతను టిడిపి రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడిగా కూడా క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. 2000 సంవత్సరం లో ఇతను అంగళ్లులో వైన్ షాపుతో ఈ రంగంలో ప్రవేశించారు. ఆతర్వాత నుండి ప్రతిసారి ఇతనికి వైన్స్ షాపులు పరిపాటిగా దక్కుతున్నాయి. కురబలకోట మండలంలో ఆయనకు ఒకేసారి మూడు షాపులు కూడా వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ వైన్స్ షాపు కూడా ఓ సారి దక్కించుకున్నారు. ప్రతిసారి ఇతను లాటరీలో వైన్స్ షాపులు తగులు తున్నాయి. దీంతో ఇతను వైన్స్ సూరిగా ప్రసిద్ధి చెందారు. అంతేకాదు వైన్స్ సూరి అంటేనే ఎవరైనా టక్కున గుర్తిస్తారు కూడా. ఈ క్రమంలో ఈసారి గట్టి పోటీలో కూడా ఇతనికి అంగళ్లు వైన్స్ షాపు దక్కడం విశేషం. ఈ షాప్ అన్నమయ్య జిల్లాలోనే ప్రత్యేకత సంతరించుకుంది. దీనికి సూరీ వైన్స్ అని తన పేరే తొలిసారిగా పెట్టుకున్నారు. కలసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లుగా వైన్స్ బిజినెస్ ఇతనికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. కొందరికి కొన్ని కలిసి వస్తాయి. ఏనాటిదో ఈ బంధం అన్నట్లుగా మద్యం షాపులకు ఇతనికి విడదీయరాని బంధం ఉన్నట్లుగా అన్పిస్తుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఇతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. స్వయం కృషితో ఎదిగిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. దీంతో సురేంద్ర యాదవ్ లక్కేలక్కు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రయివేటు మత్తు షురూ..

(మొదటి పేజీ తరువాయి)

### గుడి, బడి నిబంధనలను పాటించేనా?

మద్యం దుకాణాలు గుడి, బడికి 100 మీటర్ల దూరంలో ఉండాలనే నిబంధనలను మద్యం దుకాణదారులు పాటించేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎందుకంటే గత ప్రభుత్వంలో అటువంటి నిబంధనలు ఏమీ లేకపోయినా నచ్చిన చోట ప్రభుత్వమే షాపులు నడపడంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారు. అయితే ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో షాపులు నడుస్తుండడంతో మరి అధికారులు 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తారో లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో అన్ని షాపులు మొదలవడం తో మరి అవి నిబంధనల మేర ఏర్పాటు చేశారో లేదో అధికారులకే తెలియాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో కొంత మంది జనాభాషాల మధ్య, గుడి బడికి సమీపంలో షాపులు ఏర్పాటు చేశారని అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. మొత్తానికి మత్తుతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంటే, షాపులు దక్కించుకున్న యజమానులకు మాత్రం ఒకపక్క ఆనందం, మరోపక్క ఆందోళన కలుగుతుంది. మరి చూడాలి కొత్త మద్యం పాలసీ వ్యాపారులను గట్టి ఎక్కిస్తుందో లేక ముంచేస్తుందో.

## గ్రామాల అభివృద్ధి పల్లె పండుగ లక్ష్యం



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే పల్లె పండుగ యొక్క ముఖ్య లక్ష్యం అని ఖాజీపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం కూనవారిపల్లె, దుంపలగట్టు, రావులపల్లె గ్రామాల్లో జరిగింది. నూతనంగా గుర్తించిన రహదారుల పనుల ప్రారంభోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో భాగంగా 4000 రూపాయలు పెన్షన్ అందజేస్తున్నామన్నారు, ఇచ్చిన హామీలను దశలవారీగా ప్రభుత్వ అమలు చేస్తుందన్నారు.. గ్రామాల అభివృద్ధి కోసం కావాల్సిన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజ, పంచాయతీరాజ్ ఏఈ వరప్రసాద్, ఏపీవో చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకుడు పాపన మల్లికార్జున్ రెడ్డి, మామిళ్ళ కృష్ణారెడ్డి తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన ధ్వజస్తంభ, గణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



చక్రాయపేట మేజర్‌న్యూస్: గండి క్షేత్రంలో వెలసిన శ్రీ కోదండ రామాలయం ఆలయంలో వేద పండితులు రాము స్వామి , నరసప్ప స్వామి, గండి క్షేత్రం ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, రాఘవేంద్ర స్వామి,ఆధ్వర్యంలో నూతన ధ్వజస్తంభ, గణపతి విగ్రహ ప్రతిష్టలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త దంపతులు,బిజెపి నాయకులు గాలి హరిప్రసాద్ దొంతు సుమన్, రామచంద్రారెడ్డి కోదండరామస్వామి ఆలయ కమిటీ సభ్యులు సాదు విశ్వనాథరెడ్డి ,వెంకటరామిరెడ్డి, గంగిరెడ్డి మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ బొజ్జ అనిల్ కుమార్ రెడ్డి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, కాంపౌండ్‌వాల్‌లకు భూమి పూజ



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండల కేంద్రంలో 92.50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, స్కూల్ కాంపౌండ్ వాల్‌లకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముద్దనూరు జడ్పిటిసి సభ్యురాలు బడుగు ఉమాదేవి, ముద్దనూరు ఎంపీటీసీ సభ్యురాలు వెన్నపూస లక్ష్మీకాంతమ్మ లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వీరభద్రుడు, పి ఆర్ ఏఈ వినయ్ కుమార్, హౌసింగ్ ఏఈ రవికుమార్, ఏపీవో గంగయ్య, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ఫిష్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక కృషితో కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె నల్లగొండపల్లి గ్రామాల్లో పనులు చేపట్టేందుకు గురువారం ఎంపీడీవో మహబూబ్ బీ పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టిభూమి పూజ కార్యక్రమం నిర్వహించారు 15 లక్షలతో సిమెంటు రోడ్లు డ్రైనేజీ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి ఏపీఓ శివశంకర్ రెడ్డి ఈసీ పీరు భాష టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ పసుపుల శేఖర్ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి జాన్ రంగయ్య బాల వెంకటరెడ్డి దాదన గురువు రెడ్డి బత్తుల భద్రయ్య గాజులపల్లి రామసుబ్బయ్య సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించరాదు

**వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవరాయుడు**



వల్లూరు,మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దేవాలయాలు, పాఠశాలలు, పార్కులు, బహిరంగ ప్రదేశాలలో, క్రీడల స్థలాల నందు మద్యపానం సేవించకుండా డోజర్ తో పరిశుభ్రత చేపించిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవరాయుడు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, సీఐ రోషన్ ఆధ్వర్యంలో వల్లూరు మండలంలో పలు బహిరంగ ప్రదేశాలలో గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి పరిశుభ్రం చేపించిన ఎస్ఐ సంజీవరాయుడు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎక్కడబడితే అక్కడ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యపాన నిషేధంపై చర్యల తీసుకుంటామన్నారు, ఆలయాలు మరియు పాఠశాలలు పవిత్ర ప్రదేశాలుగా ఉండాలని తెలిపారు, అవి పరిశుభ్రంగా ఉంటే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు, యువత ఆడుకునేందుకు కూడా క్రీడల కొరకు స్థలాలు పరిశుభ్రంగా చేపించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ముద్దనూరులో పోలీస్ కవాతు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలో పోలీస్ కవాతు ను నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శాంతి భద్రతల దృష్ట్యా, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తగు జాగ్రత్తలు తీసుకునేందుకు కవాతు నిర్వహించడం జరిగిందని ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, అలాగే ముద్దనూరు పోలీస్ సిబ్బంది ఈ పోలీస్ కవాత్ కార్యక్రమంలో పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## కడప జిల్లాలో టెట్ అప్లై చేసిన అభ్యర్థులకు బళ్లారి టు ఆదోనిలో ఎగ్జామ్స్ సెంటర్ల కేటాయింపు. : సిపిఎం ధ్వజం

**ఎగ్జామ్ రాయడానికి వేలల్లో ఖర్చులు పెట్టలేక నిలిచిపోయిన అభ్యర్థులు నీరు పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం**



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు మండలం నుండి ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ టెట్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం కడప జిల్లాలో కేటాయించకుండా వారిని కర్నూలు జిల్లాలో చివర ఉన్న బళ్లారి ,ఆదోని దగ్గరలో బీమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ధనపురం వద్ద సెంటర్లు ఏర్పాటు చేసినట్లు అభ్యర్థులు వాపోతున్నారు. ఎగ్జామ్స్ సెంటర్లో వెళ్లి రావడానికి, అక్కడ ఉండి వసతులకు వేళల్లో ఖర్చు పెట్టాల్సి వస్తుందని, సామాన్య ప్రజలను విద్యార్థులను ప్రభుత్వం గుర్తించకుండా ఇలా దూరంగా సెంటర్లు ఏర్పాటు చేయడం వలన అభ్యర్థులు వేదాల్లో ఖర్చు పెట్టలేక ఎగ్జామ్లకు హాజరు కాలేకపోయామని వాపోతున్నారు. ప్రభుత్వం ఎగ్జామ్స్ సెంటర్లు ఏర్పాటు చేసేటప్పుడు అభ్యర్థుల యొక్క దూరాలను దృష్టిలో ఉంచుకొని సెంటర్లు ఏర్పాటు చేయాలని సి పి ఎం నాయకులు వినయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వేలల్లో కష్టపెట్టలేని అభ్యర్థులు అంత దూరాలకు ఎలా వెళ్తారని కనీస ఆలోచన ప్రభుత్వం చేయాలని ఇప్పటికైనా సామాన్య ప్రజలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

## తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**ఏపీ రైతుసంఘం కడపజిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి**



చెన్నూరు మేజర్ న్యూస్: జిల్లాలో అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా వరి, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిందని తక్షణమే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి తెలిపారు. గురువారం చెన్నూరు మండల గ్రామాలలో తుఫానుతో నష్టపోయిన వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. జిల్లాలో పెన్నా పాపాగ్ని నదీ పరివాహక ప్రాంతాల్లో బోరు బావుల కింద వేలాది ఎకరాలు వరి కోత దశకు వచ్చిందని ఈ తుఫానుతో తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పంట నష్టాల నమోదు నిబంధనలు సవరించి పంట ఏ మేరకు నష్టం జరిగినా ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నష్టాల నమోదులో కౌలు రైతుల పేర్లనే నమోదు చేయాలన్నారు. ఉద్యాన,వాణిజ్య పంటలకు కూడా ఇన్ పుట్స్ సబ్సిడీ పెంచాలని కోరారు. పంటల బీమా పరిహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. దెబ్బతినడం మరలా పంటలు వేయడం పెట్టుబడి పెట్టడం వలన రైతా తీవ్రంగా అప్పుల ఊబిలో కూరుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతుల పంట రుణాలు మాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో రైతు సంఘం నాయకుల సుబ్బారెడ్డితో పాటు బాధిత రైతులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలలో ఉన్న ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు మండల ఎంపీడీవో కార్యాలయంలో నేడు రేపు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు వారికి గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రణాళికను తయారు చేసేందుకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు అందువల్ల మండలంలోని 12 పంచాయితీల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరుకావాలని ప్రతి పంచాయతీ నుండి ఇద్దరు వార్డు సభ్యులలో ఒక మహిళా సభ్యురాలు శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి వేడుకలు

### బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయుల 495 వర్ధంతి వేడుకలు సింహాద్రిపురం మండలంలో గురువారం బొడ్డయ్యపాలెం ప్రాంగణంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి బలిజ సంఘీయులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుపాకుల రాఘవేంద్ర మాటాడుతూ రాయలపాలనలో విజయనగరం సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందన్నారు. దక్షిణ భారతదేశంలో పాలించిన గొప్ప చక్రవర్తిలో "శ్రీకృష్ణ దేవరాయలు" ఒక్కడిగా పేరు గాంచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ, తుపాకుల శ్రీనివాసులు, టి రాజులు, సాంబ శివుడు, తుపాకుల రమణ, ఆకుల రామాంజనేయులు, డాక్టర్ సాయి, ఇండ్ల కుమారు, బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పురపాలక కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ రాముడు, మునిసిపల్ చైర్మన్ డా..వి.వర ప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లాతో కలిసి మున్సిపల్ కార్యాలయం నందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని స్మరించు కున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కో ఆప్షన్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన మద్యం షాప్ ప్రారంభోత్సవం



తొండూరు,మేజర్‌న్యూస్ : తొండూరులో నూతన మద్యం షాప్ ను గురువారం మారెడి జోగి రెడ్డి కూటమి సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించార్ను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రారంభించిన గవర్నమెంట్ మద్యం దుకాణాలను ఎన్టీయే సర్కార్ మూసివేసింది. నూతన మద్యం పాలసీకి అనుగుణంగా కొత్త షాప్స్‌ను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. రెండేళ్ల కాల పరిమితితో ప్రభుత్వం నిర్వహించిన టెండర్లకు అనుగుణం గా నేటి నుంచి కొత్త లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. కార్యక్రమంలో తొండూరు మండల ఇన్చార్జి వెన్నపూస శివమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు పుచ్చా మారుతీ దేశాయ్ రెడ్డి. మల్లెల మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి, చింతకుంట వెంకట సుబ్బారెడ్డి, చింతకుంట చంద్రశేఖర్ రెడ్డి. పి సూర్య నారాయణ రెడ్డి, యస్ నరసింహ రెడ్డి, బి. శివఆంజనీయ రెడ్డి, బైరెడ్డి విశ్వనాథ రెడ్డి. యువ నాయకుడు మూరంరెడ్డి బాల ఓబుల్ రెడ్డి మూరం రెడ్డి సమరసింహా రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మయ్యను మాతృ సంస్థకు పంపించాలి

### జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: అంబేడ్కర్ గురుకుల పాఠశాలల కో–ఆర్డినేటర్ గా రెగ్యులర్ అధికారులను నియమించకుండా ప్రస్తుతం కడప జిల్లా మైనారిటీ కార్పొరేషన్ జిల్లా అధికారిగా కొనసాగుతున్న బ్రాహ్మయ్యకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం దారుణమని ఏఐఎస్ బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కాగితలపెంట లోని జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప, అన్నమయ్య జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల కో–ఆర్డినేటర్‌గా బ్రహ్మయ్యకు అదనపు బాధ్యతలు ఇవ్వడం దారుణమని అన్నారు. బ్రహ్మయ్య రాజంపేట మండలంలోని మన్నూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాడుగా ఉన్నాడని అలాంటి వ్యక్తికి జిల్లా అధికారి బాధ్యతలు అప్పగించడం దారుణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా బ్రహ్మయ్య ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారుల అండతో వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ మైనార్టీ కార్పొరేషన్, బి.సి, ఎస్.సి, ఎస్.టి వెల్ఫేర్ జిల్లా అధికారిగా ఎస్.సి కార్పొరేషన్ ఈడీ గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. గ్రూప్ 1 అధికారులు బాధ్యత చూడాల్సిన డిపార్ట్మెంట్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నియమించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బ్రహ్మయ్య వారి తమ్ముడు గ్రూప్ 1 అధికారి కావడంతో అధికారులను, వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ జిల్లా అధికారిగా కొనసాగుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంచార్జిలతో కాలయాపన చేస్తూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల కో–ఆర్డినేటర్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన బ్రహ్మయ్య ను మాతృసంస్థకు బదిలీ చేసి రెగ్యులర్ కో–ఆర్డినేటర్ (డి.సి.ఓ) ని నియమించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని హెచ్చరించారు.

# సమాచారం హక్కు చట్టంపై అవగాహన సదస్సు




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలంలో గ్రామ వ్యవసాయి సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులకు మండల వ్యవసాయాధికారిణి డాక్టర్ పి. ప్రసన్న ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం –2005పై పూర్తి అవగాహన కల్పించారు. సెక్షన్ 6,7(1) ప్రకారం, దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లో అడిగిన పూర్తి సమాచారం ఇవ్వవలసి ఉంటుందన్నారు. సెక్షన్ 4(1) (ఎ) ప్రకారం కార్యాలయ ఆవరణంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అడ్వకేట్ అధికారి పేర్లు, హోదా మొబైల్ నెంబర్ విధిగా తెలుపాలన్నారు. సెక్షన్ (7)లో పరిమితిని కూలంకషంగా వివరించడం జరిగిందన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం పై స్థాయి అధికారులకు అప్పీలు చేసుకోవచ్చునన్నారు. ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులు, సంస్థల నుండి పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నూతన విజయ్ రెడ్డి వైన్ షాపును ప్రారంభించిన టిడిపి మారెడ్డి జోగి రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి సప్తగిరి హోటల్ సమీపాన గతంలో ఉన్నటువంటి భారత్ మినీ థియేటర్ సమీపాన నూతనంగా ఏర్పాటుచేసిన విజయ్ రెడ్డి వైన్ షాపును సింహాద్రిపురం మండల టిడిపి ఇంచార్జి మా రెడ్డి జోగి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మద్యం ప్రియులకు ఇచ్చిన మాట ప్రకారం నాణ్యమైన మద్యమును అందించే ఉద్దేశంతో 99 రూపాయలకే మద్యం బాటిలను అందించారని, కల్తీ లేని అన్ని రకాల బ్రాండ్ల మద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, గత ప్రభుత్వం కన్నా మద్యం తక్కువ ధరకే అమ్మడం జరుగుతుందన్నారు. దుకాణ యజమానులు కస్టమర్లను ఆప్యాయంగా పలకరించి వారి మన్ననలు పొందితే వ్యాపారం అదంతా కదే అభివృద్ధి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్థసారధి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కూటమి సభ్యులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక్ వైన్ షాప్ ప్రారంభించిన టిడిపి సీనియర్ నాయకులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : గురువారం మున్సిపాలిటీ పరిధి పోరుమామిళ్ల బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన కార్తీక్ వైన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, బద్వేల్ మండల అధ్యక్షులు బి.రవికుమార్ రెడ్డి మిత్తికాయల రమణ, షేక్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) రాగిమాన్ ప్రతాప్ కుమార్, ప్రభాకర్, కొండపల్లి సుభాష్ కుమార్, అమర్నాథ్ రెడ్డి రమేష్ రెడ్డి తో పాటు పలువురు నాయకులకు మరియు వారి ఆత్మీయులకు ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించిన షాప్ యజమాని ఆర్. విష్ణు మోహన్ రెడ్డి, బి. రవి కుమార్ రెడ్డి, పార్ట్నర్స్ టిడిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల కాలనీ పై ప్రభుత్వానికి వివక్ష తగదు

కడప సిటి మేజర్ న్యూస్: నగర శివార్లలో ఉన్న దళితుల కాలనీ, 48వ డివిజన్ పై పూర్తి వివక్ష నగర పాలక సంస్థ వారు పూర్తి వివక్షత చూపుతున్నారని దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి, సిపిఐ నాయకులు కానగల మునెయ్య ఆరోపించారు గురువారం ఆయన వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా హోమియోపతి కాలేజ్ కు వెళ్లే దారిలో వర్షపు నీటిని తొలగించడం లేదని విమర్శించారు ఈ మార్గంలో సరైన రోడ్డు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు నగరంలోని రామరాజు పల్లి హోమియోపతి కాలేజీకి వెళ్లే ప్రధాన దారి గుంతల మయంగా మారిందని చెప్పారు అంతే కాకుండా పూర్తిగా వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని గత కొన్ని సంవత్సరాలుగా నగరపాలక సంస్థ అధికారులు దృష్టికి తీసుకెళ్లి నా ఫలితం లేదన్నారు ఇందులో కమిషనర్లు దృష్టి పెట్టి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు తమ పార్టీ అధికారంలోకి వచ్చాక నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించి సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు

## మండలాభివృద్ధికి అధికారులు దోహద పడాలి

### ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి




నందలూరు, మేజర్ న్యూస్ : మండల అభివృద్ధికి అధికారులు దోహద పడాలని మండల పరిషత్ అధ్యక్షుడు మేదా విజయ భాస్కర్ రెడ్డి గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అన్నారు. ఎంపీడీవో సుజాతమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీపీ అధికారులు ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని హితువు పలికారు. శాఖా పరంగా ప్రజలకు దగ్గరై వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అలాగాక పార్టీలు వారీగా ప్రజలను విడదీసి ప్రభుత్వ పథకాలను, సేవలను నిలుపుదల చేస్తే వారిపై చర్యలు తీసుకుం టామని ఆయన అన్నారు. కొంతమంది అధికారులు ప్రజలకు తమ సేవలు అందకుండా పార్టీ పరంగా చూస్తున్నారని తమకు ఫిర్యాదు వచ్చిందని, అలా రావడం దానిని పై స్థాయికి తీసుకెళితే అధికారులకే ఇబ్బంది అవుతుందని ఆయన హెచ్చరించారు. సర్వసభ్య సమావేశానికి మండలంలోని సర్పంచులు గైహాజరు కావడం చాలా దురదృష్టకరమని సమస్యలు తెలుసుకునేందుకే ఇటువంటి సమావేశాలు ప్రతి రెండు లేదా మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ప్రజలు తమ అవసరాలు ప్రభుత్వానికి తెలియజేసేందుకు సర్పంచులు , ఎంపీటీసీ లను ఓర్ల ద్వారా ఎన్నుకుంటారు అని అన్నారు. కానీ ప్రస్తుతం రాజకీయాలే ముఖ్యమని ప్రజా సమస్యలను పక్కన పెడుతూ గెలిచిన నాయకులు తమ స్వలాభం కోసమే ఉన్నారని ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని అన్నారు. కనుక అధికారులు నాయకులు మాటలు కొంత వరకే వినాలి తప్ప అదే పనిగా అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అని ముందుకు సాగితే వారికే ముప్పు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అనుదీప్ జై సింహ, తుమ్మల భావన, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై నిత్యావసర ధరల భారాన్ని తగ్గించాలి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల భారాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రజా పంపిణీ ద్వారా 16 రకాల నిత్యావసర సరుకులు అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక సంతగేటులోన ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కారణంగా పేద,మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ధరలు తగ్గించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన ఆరోపించారు. ఉల్లి, టమోటా బ్లాక్ మార్కెట్కు తరలడంతోనే కొరత ఏర్పడిందని మార్కెట్‌తోపాటు రైతు బజార్లలో సామాన్యులకు అందుబాటులోకి రావడం లేదని ఉల్లి, టమోటా దిగు బడి సరిగ్గా లేకపోవడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారస్తులు చెప్పినప్పటికీ మిగిలిన కూరగాయలు, నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మదన పల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ సంస్కృత సాహిత్యంలో పేరు గల కవి వాల్మీకి మహర్షి అని 11వ బెటాలియన్ ఇంచార్జ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప కొనియాడారు. సిద్దవటం మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప హాజరై మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎ.ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాముడి జీవితాన్ని ఆవిష్కరించిన మహనీయుడు శ్రీవాల్మీకి మహర్షి



మదనపల్లె,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాగిమాను సర్కిల్ వాల్మీకి సర్కిల్ వద్ద గల వాల్మికి విగ్రహాలకి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి మహర్షి అశయాలు సాధనకై పనిచేద్దామన్నారు. ఈ సందర్బంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ సంపూర్ణ రామాయణాన్ని లిఖించి శ్రీరాముని గొప్పతనాన్ని దశదిశల వ్యాపింప చేసి మానవీయ విలువలను, బంధాలను సజీవంగా ఉంచిన పురుషోత్తముడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. వాల్మీకిల ధైర్య సాహసాలకు ఎయిర్ ఫోర్స్, న్యావీ, మీలటరీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్, రామసముద్రం మండల అధ్యక్షులు ఖాదర్‌బాషా, నాయకులు మీనా కుమారి, ఈశ్వరమ్మ, నాగరాజు, సోమశేఖర్, రాణి, ఖాసీం, రవి,సమీర్, మహమ్మద్, సమివుల్లాలు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితాలో చేరిస్తేనే వాల్మీకులకు న్యాయం జరుగుతుంది

### - విశ్రాంత డిఎస్పీ సుకుమార్



మదనపల్లె, మేజర్ న్యూస్ : విశ్రాంత డిఎస్పీ, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ ఆద్వర్యంలో చిత్తూరు జిల్లా,పుంగనూరు పట్టణంలోని ముడెప్ప సర్కిల్ నందు గురువారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వాల్మీకుల కులదైవం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మికులకు గుర్తింపు తెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వాల్మీకులకు బిసిలుగా గుర్తింపు ఉందని,గతంలో రాష్ట్రంలో ఎస్టీలుగా వున్నారని గుర్తు చేశారు. వాల్మీకులు ఆర్థిక, సామాజిక, విద్యా పరంగా చాలా వెనకబడి వున్నారని,వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం తిరిగి ఎస్టీలుగా పునరుద్ధరించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన సి.ఐ శ్రీనివాసులు శ్రీరాముని జీవితాన్ని రామాయణంలో చక్కగా రచించి తన జీవితానికి సార్ధకత చేకూర్చుకున్నా రన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివ,చర్చి సెక్రటరీ ఆర్జే భరత్ భూషణ్,మాజీ కౌన్సిలర్ కృపారావు,టీచర్ వెంకటపతి,కొత్తకోట సర్పంచ్ చిన్న,మాజీ జడ్పిటిసి జయరాం పాల్గొన్నారు.

## వాల్మీకుల సంక్షేమానికి మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రామాయణాన్ని మధుర కావ్యంగా మలిచి మానవ జాతికి అందించిన వాల్మీకి మహర్షి జయంతిని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రవి కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని చిత్తూరు బస్టాండ్ కూడలిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ సీనియర్ నేత చల్లపల్లె నరసింహ రెడ్డి,డాక్టర్ ఎన్.సేతు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి ఆదర్శవంతమయిన జీవితాలను రామాయణం రూపంలో అందించిన మహాకవి వాల్మీకి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్,కృష్ణమూర్తి,పట్టణ ప్రధాన కార్యదర్శి భవాని సీనియర్ నాయకులు నాగరాజు,డి.ఆర్ జగదీష్, మధుబాబు,వెంకటేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షులు కొండయ్య రెడ్డి, ప్రసాద్, బిజెపి రాజంపేట జిల్లా ఆర్టిఐ కన్వీనర్ దినేష్ పాల్గొన్నారు.

## రెవిన్యూ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి మండల కేంద్రమైన సిద్ధవటం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేశారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ మురాశావల్లి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరుగల మహోన్నతమైన వ్యక్తి అని రామాయణాన్ని రచించినటువంటి వాల్మీకి జయంతి వేడుకలు గ్రామ గ్రామాన జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరు కూడా ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి

### ఎంపీడీవో భానుమూర్తి రావు



కలికిరి మేజర్ న్యూస్ : మండలంలో పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సంబంధింత అధికారులకు ఎంపీడీవో భానుమూర్తి రావు సూచించారు. ఇటీవల కురుస్తున్న తుఫాను అనంతరం ప్రతి గ్రామంలోనూ మంచినీటి సౌకర్యంపై, మురికినీటి కాలువలు శుభ్రంగా ఉంచుకోవడం ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీన్ చేయడం, పారిశుధ్యము తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని తరచూ పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఈవోలు పాల్గొన్నారు.

## 22న జాబ్ మేళా

తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లెలోని శ్రీ టిఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 22న జరిగే జాబ్ మేళాకు నిరుద్యోగ యువత తరలిరావాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి నాగరాజు కోరారు. ఈ జాబ్ మేళా రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం సీడప్ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని ఇందులో ముత్తూట్ ఫైనాన్స్, యంగ్ ఇండియా సంస్థలకు జూనియర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అభ్యర్థులు కావాలని ఎందుకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ విద్యార్హతతో 18 నుండి 30 ఏళ్ల వయసుకు లోబడిన వారు తమ బయోడేటా, సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఈనెల 22న ఐటిఐలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య 9618655759ను సంప్రదించాలన్నారు.

## వాల్మీకి మహర్షి శత జయంతి

లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి అని మండిపల్లి రాహుల్ రెడ్డి మృదురాజ్ సంఘ నాయకులు విజయభాస్కర రామాంజనేయులు అన్నారు రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతా రాముల సద్గుణాలును, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంభ విలువల నుంచి సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర టిడిపి జిల్లా బిసి నాయకుడు రామాంజనేయులు రెడ్డయ్య కృష్ణ, కడియాల వెంకట సూర్యప్రసాద్.కావలి ఆంజనేయులు, గంట వెంకట కృష్ణయ్య,రెడ్డన్న, బిజెపి కృష్ణయ్య జై చంద్ర టిడిపి యువ నేస్తం సికేపల్లి నాయకులు టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్ బసయ్య పురుషోత్తం రెడ్డయ్య ధనుంజయ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ఎం.నరసింహులు ఆంజనేయులు ఆంజనేయులు రామాంజనేయులు రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలం

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు నియోజకవర్గంలో పల్లె పండుగ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు ద్వారా సస్యశ్యామలంగా గ్రామీణ ప్రాంతాలు మారుతున్నాయని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట, తుంగా వాళ్ళ పల్లె, కమ్మపల్లి, ప్రాంతాలలో ఒక కోటి 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి లు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో పల్లె పండుగ ద్వారా ప్రతి పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచి ఉమ్మడి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని నియోజకవర్గ ప్రజలకు సాటి చెబుతామని అన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో రైల్వేకోడూరును ఆదర్శవంతంగా తెలియజేసేందుకు ముక్కరూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అంటే అభివృద్ధి చేసి చెబుతామని అన్నారు. భారీ వర్షంలో ఉన్నా పూర్తిస్థాయిలో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి పంచాయతీని ఆదర్శవంతంగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి జీవనాన్ని కొనసాగించాలని అన్నారు. పునరావాస బాధ్యతలకు సంబంధిత పాఠశాలల్లో ఏర్పాట్లను చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున, ఏపీవో ఉమామహేశ్వరరావు, గిరిబాబు నాయుడు, నల్లగుండ్ల జయప్రకాష్, వేణుగోపాల్ రెడ్డి, అరవ వెంకటయ్య, ఎస్సై నవీన్, నాగేశ్వరావు తో పాటు పలువురు స్థానిక సర్పంచులు ఉడుం శివారెడ్డి తో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయం మార్పు

## తహశీల్దార్ హరికుమార్ వెల్లడి

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబల్లపల్లి రెవెన్యూ కార్యాలయాన్ని మార్పు చేస్తున్నట్లు తహశీల్దార్ హరికుమార్ తెలిపారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుని కూలడానికి సిద్ధంగా వుందని. తేలికపాటి వర్షానికి పైపెచ్చులూడి నీటి మడుగులు ఏర్పడి రికార్డులు సైతం తడిసిపోతున్నాయని, ఈ కోవలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి తాసిల్దార్ కార్యాలయంలో గదులన్నీ పూర్తిగా నీటి మడుగు లయ్యాయి. ఈ కోవలో బుధవారం అర్ధరాత్రి కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి వైర్లు దగ్ధం అవుతుండగా కార్యాలయం లోని సిబ్బంది హుటాహుటిన తాసిల్దార్ హరిప్రసాద్‌కు సమాచారం అందించారు. వెంటనే తాసిల్దార్ కార్యాలయం చేరుకొని విద్యుత్ సరఫరా ఆపివేసి తగు జాగ్రత్తలు తీసుకున్నాడు. ఐదేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం తాసిల్దారు కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అప్పట్లో నిధులు చాలవని కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో కార్యాలయ పరిస్థితి మరింత దిగజారింది. ప్రతినిత్యం అధికారులతో పాటు వందలాది మంది కక్షిదారులు కార్యాలయానికి వస్తూపోతుంటారు. వర్షం పడితే అధికారులే బిక్కు బిక్కుమంటూ కాలం వెలదీసే దుస్థితి నెలకొంది. ఇక కక్షిదారులైతే కార్యాలయం లోకి వెళ్లడానికి సాహసం చేసేవారు కాదు. గతంలో పలుమార్లు



ఊడిన పైకప్పు పెచ్చులు

కార్యాలయం పైకప్పు పెచ్చులు ఊడి చిన్నపాటి ప్రమాదాల సైతం జరిగిన దాఖలాలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం అప్పటి తాసిల్దార్ కార్యాల యాన్ని తాత్కాలికంగా అద్దె భవనంలోకి మార్చడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. కనీసం పాత ఎస్టి బాలికల హాస్టల్ భవనంలోకి మార్చడానికి సైతం చేసిన ప్రయత్నం జరగలేదు. గురువారం కార్యాలయం విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అధికారులు పనులు నిలిపివేసి లోపలికి వెళ్లడానికి భయపడి కార్యాలయం బయట వేచి చూడక తప్పలేదు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం తాసిల్దారు కార్యాలయాన్ని తాత్కాలికంగా వేరే చోటికి మార్చి నూతన భవన నిర్మాణానికి కృషి చేయాల్సి ఉంది.

# గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అభివృద్ధే మా నినాదంగా చంద్రన్న సారథ్యం లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని,ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతి వ్యక్తికి భరోసా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అందులో భాగస్వామ్యులవుతున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు రాజంపేట మండలం హత్యరాల గ్రామంలో 1,52,00000 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతో పేరు పొందిన హత్యరాల త్రేతేశ్వర స్వామి సన్నిధి నందు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని,స్వామి కృపతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందేల శక్తి వంచన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అభివృద్ధి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ప్రతి ఒక్కరురాష్ట్ర ప్రభుత్వానికి పండగ నిలవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతకుముందు హత్యరాల ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం స్వాగతం పలికారు అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పంచాయతీరాజ్ ఈ.ఈ రామచంద్ర నాయక్, డి ఈ ముజీబ్ భాష,శ్రీనివాసరావు, ఏఈ రమణ, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,సచివాలయ సిబ్బంది నాగలక్ష్మి,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు,సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,భాకరాపేట సర్పంచ్ ప్రతాప్,రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, దగ్గుపాటి రవి,సర్పంచ్ కోటయ్య నాయుడు, హత్యరాల మాజీ చైర్మన్లు శంకర్ రాజు,కోవూరు వెంకటేశ్వర్ల నాయుడు,పూల బాలాజీ,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,జీ.వి సుబ్బరాజు,తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు వాణి శంకర్, నాయకులు కడప రాంప్రసాద్,మోహన్,కృష్ణా రోహిత్,చంద్రశేఖర్, సుబ్బయ్య జివి రమణ నన్నయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో గురువారం కమిషనర్ మనోజ్ రెడ్డి మధ్యాహ్న విసిట్‌లో భాగంగా కోటిరెడ్డి సర్కిల్ , కోర్టు వద్ద నుండి ఆర్టీసీ సర్కిల్, వై జంక్షన్ వద్ద నుండి అప్సరా సర్కిల్, చిన్న చౌక్ మరియు కొండాయిపల్లి ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. కోటిరెడ్డి సర్కిల్ వద్ద నిర్మించిన డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి డ్రైన్, రోడ్డు పనులను పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. కోర్టు వద్ద నుండి ఆర్టీసీ సర్కిల్ వరకు నిర్మిస్తున్నటువంటి డ్రైనేజీ పనులను పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యత లోపాలు లేకుండా చూసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. వై జంక్షన్ వద్ద నుండి అప్సర సర్కిల్ వరకు జరుగుచున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. అనంతరం కొండాయపల్లి ప్రాంతం వద్దనుండి వచ్చు వర్షపు నీరు సజావుగా వెళ్ళుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు.

# రామాయణం స్ఫూర్తితో మానవతా విలువలను పెంపొందించుకోవాలి

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ క్యాం ప్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి స్మరించుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావా లను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి గారు సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ మురళీధర్, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ జ్యోతి, సిబ్బంది, ఆర్ ఐ లు ఆనంద్, టైటాస్, శ్రీశైల రెడ్డి, పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## కొండపేట యస్సి కాలని దూలవారిపల్లి బీసీ కాలనీలలో వీధిలైట్లు వెలిగేదెప్పుడు?

### చీకటి మబ్బులు వీడే దెప్పుడు



కలసపాడు,మేజర్‌న్యూస్ : కలసపాడు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండే తెల్లపాడు గ్రామ పంచాయతీ లోని కొండపేట ఎస్సీ కాలనీ దూలవారిపల్లి బీసీ కాలనీ లలో వీడిలైట్ల వెలగకపోవటం తో ప్రజల అవస్థలు చెప్పలేనివని, ఎన్ని దపాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని యస్సి, ఎస్టీ,కాలనీ బిసి కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు రాత్రివేలల్లో వృద్ధులు, చిన్న పిల్లలు, ప్రజలు, పలురకాల ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, మా పంచాయతీలోని కొండపేట ఎస్సీ కాలనీ దూలం వారి పల్లె బీసీ కాలనీలలో వీధి లైట్లను సరిచేసి, మరమ్మతులు చేపట్టి రాత్రుల్లో వీధి దీపాలు వెలిగించాలని, ఊరి చుట్టూ కంపచ్చేట్లు, తెలుగు గంగ కాలువ నీరు పారుతుండటముతో గ్రామంలోనికి విషపురుగులు, పాములు వస్తున్నయని, ఇటీవల గంగ కాలువ కట్ట అనుకోని ఇంటిలోనికి గత సంవత్సరం కొండ చిలువ వచ్చి రాత్రంతా ఇంట్లో చేరుకొన్న విషయం అధికారుల దృష్టికి తెచ్చామని, ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు వెలిగే,విదంగా చర్యలు తీసుకొని ప్రమాదాలు జరుగకముందే విష పురుగులు జంతువుల బారినుండి కాపాడాలని ఎస్సీ కాలనీ బీసీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించండి

### మండల ఎంపీపీ గండి భారతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : గత సమావేశంలో చర్చించిన సమస్యలు ఏవి పరిష్కారం కానప్పుడు సభలు నిర్వహించడం ఎలాంటి ప్రయోజనం ఉండదని అదేవిధంగా ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని ఎంపీపీ గండి భారతి తెలిపారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీడీవో జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక శాతం వర్షాలు దీనివల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాలు బారిన పడే అవకాశం ఉందని దీనిపై ప్రతి ఒక్కరు ప్రతి అధికారి శ్రద్ధ పెట్టాలని ఆమె తెలిపారు మండలంలో పలు చోట్ల పైపులు పగిలి లీకేజీలై తాగు నీరు కలుషితమవుతుంది. వెంటనే ఎక్కడెక్కడ లీకేజీ అవుతున్నాయో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గుర్తించి మరమ్మత్తులు చేసి లీకేజీలను అరికట్టి నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వర్షాలు కురుస్తున్నందున తాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని ప్రతి 15 రోజులకోసారి ట్యాంకులను క్లోరినేషన్తో శుభ్రం చేయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వ్యవసాయశాఖ ఏవో సరస్వతి మాట్లాడుతూ 25 శాతం రాయితీతో రైతులకు శనగలు ఇస్తున్నామని మాట్లాడుతుండగా ఇంతలో మండల సర్పం చుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డిలు లేచి ప్రస్తుతం రైతులకు రాయితీతో వస్తున్న శనగలు బయట మార్కెట్లో ఉన్న ధర కంటే ఎక్కువగా ఉన్నాయని దీని వల్ల రైతులకు ఉపయోగంలేదన్నారు. అలాగే గత ప్రభుత్వంలో చేసిన పనులకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు విద్యుత్తు ఛార్జీలకు జమచేశారని, ఏకగ్రీవ పంచాయతీలకు వచ్చిన నిధులు ఇవ్వలేదని, ఏడాదిలో మా పదవి అయిపోతుందని మేము ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయాను. సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు శాఖ ఏఈ చాంద్ షా మాట్లాడుతూ కొత్త ట్రాన్స్ఫార్మా లు స్తంభాలు వచ్చాయని అవసరమున్న చోట ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు 9 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నామన్నారు. ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన అంశాలనే ఇంతవరకు చేయలేదని ఇప్పటికైనా చేయాలని అధికారులకు సూచించారు. పీఆర్ ఏఈ నిరంజన్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి, ఎమ్డీవో సుబాషిణి వెలుగు ఏపీఎం గంగాధర్, ఉపాధి ఏపీఎం పార్థసారధి తదితర అధికారులు తమ శాఖ పనితీరు, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజాప్రతినిధుల సమస్యలను నివృత్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర. ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పల్లె పండగతో గ్రామ స్వరాజ్యం

### కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి
### సీసీ రోడ్డు శంకుస్థాపనలో కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, టిడిపి నాయకుడు కృష్ణారెడ్డి

వల్లూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు కొట్లూరు పంచాయతీలోని బీచువారిపల్లి గ్రాములో పల్లె పండుగ నిర్వహించిన స్థానికులు, బీచువారిపల్లి గ్రామలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కృష్ణారెడ్డి, పంచాయతీ సెక్రటరీ హరీష్, ఓబులేసు యాదవ్‌లు, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్ టెంకాయ కొట్టి ప్రారంభించారు, హరికృష్ణ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు, గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీల అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు, పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్దె లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు, కమలాపురం నియోజకవర్గం లో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లక్ష్యం అన్నారు, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రగతి పరుగులు తీస్తుందని, గ్రామీణ ప్రాంత ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొట్లూరు పంచాయతీ



సెక్రెటరీ హరీష్, ఏఈ ఉదయ్, ,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేష్, వెటర్నరి డాక్టర్ మాధురి, సుబ్బారెడ్డి, డీలర్ రామకృష్ణ, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, తెలీదేల శివయ్య, నాగేష్ యాదవ్ స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్.పి ఆదేశాల మేరకు బహిరంగ మద్యపాన నిరోధానికి పోలీసుల చర్యలు

### ఎస్.పి కి కృతజ్ఞతలు తెలిపిన యువత



కమలాపురం, మేజర్‌న్యూస్ : బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించరాదని అలా సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రోషన్ ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు గురువారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర్లు ఉత్తర్వులు మేరకు కమలాపురం సిఐ ఎస్.కె రోషన్, ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, సిబ్బంది సహకారంతో పోలీస్ స్టేషన్ పరిధిలో కంపచెట్లు, ఇతర పిచ్చి మొక్కలను తొలగించి క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దారు. కమలాపురం టౌన్ లోని షాదీఖానా, రైల్వే స్టేషన్, గఫర్ పెట్రోల్ బంక్, పుత్తా కాలేజ్, కోగటం రోడ్డు, మొదలగు ప్రదేశాలలో బహిరంగ మద్యపానం చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు, ఆ 12 ప్రదేశాలను పోలీసు సిబ్బంది శుభ్రపరచి అక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగడానికి ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ ప్రదేశాలను యువత కోసం క్రీడామైదానాలుగా తీర్చిదిద్ది క్రికెట్, వాలీబాల్ ఆడుకునే విధంగా చర్యలు తీసుకున్నందుకు యువత కడప జిల్లా ఎస్పీకి స్థానిక పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళులు

### ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష



కడప, మేజర్‌న్యూస్: యస్.కే.ఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం బాషా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి వాల్మీకి మొదట గజదొంగగా వృత్తిని ప్రారంభించి అడవులలో దారుల యందు కాపు కాచి బాటసారిలను దోచుకునే వాడని, అదేవిధంగా ఒకరోజు నారదుని కూడా దోచుకోవడానికి ప్రయత్నించగా నారదుడు ఈ విధంగా ప్రశ్నించాడు. నీవు నీ కుటుంబాన్ని పోషించుకోవడానికి కదా ఈ దొంగతనం చేసేది. ఈ దొంగతనం వల్ల కలిగే నీ ఈ పాపాన్ని నీ భార్య కూడా పంచుకోగలదా అని అన్నాడు. అందుకు తప్పనిసరిగా నా భార్య కూడా నా పాపంలో సగభాగం పంచుకుంటుంది అని బదులిచ్చాడు. పంచుకుంటుందో లేదో నీ భార్యని అడిగి చూడు అని నారదుడు చెప్పాడు. ఆనాథుని మాట ప్రకారం భార్యను అడగగా నేనెందుకు నీ పాపాన్ని పంచుకుంటాను ఎవరి పాపం వారిదే అని భర్తతో చెప్పింది. తన భార్య మాటలతో వాల్మీకికి జ్ఞానోదయం కలిగింది. దొంగతనం చేయడం మహా పాపమని భావించాడు. నారద మహాముని ప్రబోధ వల్ల ఒక మంచి మనిషిగా మారి రామ భక్తునిగా తయారయ్యి సంసారాన్ని త్యజించి గొప్ప తపస్విగా మారి రామాయణాన్ని రచించాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి గురువిరెడ్డి డాక్టర్. గురు మోహన్ రెడ్డి, డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి, డాక్టర్ వీరయ్య, శ్రీమతి నాగవేణి, రవి శేఖర్ రెడ్డి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# వేదాంత దార్శనికుడు వాల్మీకి మహర్షి

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం వద్ద వెలసిన రామాలయంలో వాల్మీకి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో వాల్మికులు వాల్మీకి మహర్షికి చిత్రపటాకిని పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం శోభాయాత్ర, కోలాటం,మాడ వీధులలో వాల్మీకి చిత్ర పఠం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈశ్వరిదేవి మఠం పీఠాధిపతి శివకుమార్ స్వామి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ చంద్రమూర్తి జీవితాన్ని తెలిపే వాల్మీకి రామాయణమే ప్రధాన ప్రమానుముగా సర్వత్రా అంగీకరింప బడుతుందన్నారు ఆయన వేదాంతి, దార్శనికుడు, సంస్కర్త, మార్గ దర్శికూడని ఆయన తన రామాయణ కావ్యం ద్వారా ఆదర్శ మానవుడు ఎలా వుండాలి, భార్యా భర్తల మధ్య, తండ్రి కొడుకుల మధ్య, అన్నతమ్ముల మధ్య, ప్రభువు సేవకుల మధ్య అనుబంధం ఎలా వుండాలి, కార్య సాధకుడు ఎలా వుండాలి అని సమాజానికి అర్థమయ్యే విధంగా తెలియజేశాడని వాల్మీకి జయంతి నీ రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం అని వాల్మీకి మహర్షి సందేశాలు సార్వ జనీనం, సార్వ కాలీనం, సార్వ ప్రాంతీయం ఆయన జీవితం ప్రతి మానవునికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తి దాయకం, మార్గదర్శకం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి,వాల్మీకి సంఘం నాయకులు మండ్ల నరసింహ,మినిగే వెంకటేష్,నాగరాజు, బాలు, నారాయణస్వామి,కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వాల్మీకి సేవా సమితి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహణ



జమ్మలమడుగు రూరల్ న్యూస్: జమ్మలమడుగు వాల్మీకి సేవా సమితి వారు వాల్మీకి మహర్షి వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలియజేశారు. రామాలయం నందు పూజా కార్యక్రమాలు నిర్వహించారు టిఎన్ఆర్ దగ్గర ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పాలాభిషేకం మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించారు గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్ రఫీ బెడ్లు పండ్లు బిస్కెట్లు పంచి పెట్టడం జరిగినది చమ్మలమడుగు వాల్మీకి సేవా సమితి అధ్యక్షుడు పెద్దకంబయ్య మాట్లాడుతూ ఈ ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని వరంగా ఇచ్చిన రామాయణ మహా కావ్య సృష్టికర్త వాల్మీకి మహర్షి వారసులుగా వాల్మీకి మహర్షి జయంతిని ప్రతి ఇంట ప్రతి ఊరు వాడల ఘనంగా జరపడం జరిగిన వాల్మీకుల చిరకాల వాంఛ ఎస్టి పునరుద్ధరణ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఒక ప్రకటన విడుదల చేయాలని జమ్మలమడుగు వాల్మీకి సేవా సంఘం పెద్ద కంబయ్య మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షుడు పెద్ద కంబయ్య వెంకటేశు సుధాకర్ బ్రహ్మయ్య బాల రంగడు వెంకటనారాయణ మద్దిలేటి సుబ్బయ్య లక్ష్మీ నరసింహులు నారాయణ ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మల్లెపల్లెలో నూతనంగా ప్రారంభించిన మద్యం షాపు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండలం,మల్లేపల్లిలో మద్యం దుకాణాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుడు పూజ శివయ్య యాదవ్ లాటరీ ద్వారా దక్కించుకుకోగా గురువారం ఉదయం ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పూజ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు మేరకు ఎమ్మార్పీ రేట్లకే కస్టమర్లకు మద్యాన్ని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి, సాంబశివారెడ్డి,మేకల సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మద్యం కొనుగోలుకు అధిక సంఖ్యలో క్యూలో నిలబడి ఉన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు .అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసుల కవాతు



చెన్నూరు మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మరి ముఖ్యంగా రాత్రి వేళల్లో దొంగతనాలు, గొడవలు, ఘర్షణలు,ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించడం,ఇసుక అక్రమ రవాణా తదితర వాటిని నిరోధించేందుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మండలంలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు సిఐ పురుషోత్తం రాజు తెలిపారు. ఇందులో భాగంగా గురు వారం రాత్రి చెన్నూరు,కొండపేట గ్రామాలలోని వీధి వీధినా సుమారు ఎని మిది కిలోమీటర్ల పైగా ప్రత్యేక పోలీస్ బృందంతో కవాతు నిర్వహించడం జరి గిందని సీఐ తెలిపారు. అలాగే రాత్రివేళ గ్రామాలలో ఇలాంటి ఇబ్బంది కరమైన సంఘటనలు జరిగిన పోలీసుల దృష్టికి తేవాలని సీఐ కోరారు



## గ్రామ పంచాయతీ ఉప సర్పంచులు వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణ : ఎంపీడీవో



కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, ఒక మహిళ వార్డు మెంబర్ పురుషుడు వార్డు మెంబర్ల ఒకరు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు మండల అభివృద్ధి అధికారిణి మహబూబ్ బీ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 18 ,19 తేదీలలో గ్రామపంచాయతీ ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ఒక మహిళ, ఒక పురుషుడు గ్రామ ఉపసర్పంచ్ లకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని ప్రతి పంచాయతీ నుండి మహిళ వార్డు నెంబరు పురుష ఉన్న వార్డు నెంబరు తో పాటు గ్రామ ఉపసర్పంచి తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ లో సాధారణ పరిపాలన , ఏ పి పీ ఆర్ చట్టం 1994 యొక్కముఖ్య నిబంధనలు , గ్రామ పంచాయతీ లో త్రాగునీటి సరఫరా, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులలతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీ ఆస్తులు ఇతర అంశాలు అమలు చేయడం పై చర్చించడం జరుగుతుందని ఎంపీడీవో వివరించారు.

## తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపెష్ రెడ్డి జన్మదిన వేడుకలు



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష రెడ్డి జన్మదిన వేడుకలు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగిందని మాజీ ఎమ్మెల్సి దేవగుడి నారాయణరెడ్డి పత్రికలకు తెలియజేశారు. క్యాంపు నిమిత్తం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉన్నటువంటి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికై ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కి పాటుపడతానని తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి భూపేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీలో కార్యకర్తలు నాయకులు ఆనందోత్సహాల్లో సంబరాలు జరిపారు.

## బోనాల,పార్నపల్లి,గ్రామాలలో పల్లెపండుగ



లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని బోనాల పార్నపల్లి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో బోనాల గ్రామంలో రెండు వర్కులు సిసి రోడ్లకుగాను16 లక్షల ఒక వెయ్యి ఆ గ్రామంలో భూమి పూజ చేశామన్నారు. అలాగే పార్నపల్లి గ్రామంలో ఉపాధి హామీ, సంబంధించి సీసీ రోడ్డు ఒక్క వర్కు,10 లక్షల 91,000 ఆ గ్రామంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఈ సుధాకర్ రెడ్డి, ఏపీ డి సుబ్బారెడ్డి, ఎంపీడీవోశ్రీనివాసులు రెడ్డి, ఏవో,లోకేశ్వరరావు, ఏపీవో,గంగరాజు,టిడిపి నాయకులు, ధనుంజయనాయుడు, పుల్లయ్య నాయుడు, శేఖర్ రెడ్డి, ఈసీ భాస్కర్, టి ఏ సత్యనారాయణ రెడ్డి, భాష,సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఆ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పార్నపల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలోగురువారం వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. అలాగే పార్నపల్లి బస్టాండ్ వద్ద హర్షి వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పూలమాలవేసి టెంకాయలు కొట్టి, ఆయన జయంతి వేడుక సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆయనకు నివాళులు అర్పించారు. అలాగే పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అంకే గోపాల్, సూర్యనారాయణ, రంగయ్య, శివ,ఆంజనేయులు, ఆ గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

